క్లుప్తంగా

రైతుల కోసమే నాణ్యమైన విత్తనాలు

• బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్



విత్తనాల కిట్లు అందుకున్న రైతులతో ఎమ్మెల్యే

నెన్నెల: విత్తన స్వయం సంవృద్ధి లక్ష్యంగా రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేస్తుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 'గ్రామ గ్రామానికి వ్యవసాయ విశ్వవిద్యాలయ నాణ్యమైన విత్తన పంపిణీ' కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి రైతులకు విత్తనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభ్యుదయ రైతులకు ఐదు ప్రధాన పంటలకు సంబంధించిన వరి, కంది, పెసర, మినుము, జొన్న లాంటి నాణ్యమైన విత్తనాల కిట్లను అందజేస్తామని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా అన్ని రెవెన్యూ గ్రామాల్లో వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేయబడిన నాణ్యమైన విత్తనాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా క్యూఎస్ఈవీ నోడల్ అధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్, జిల్లా వ్యవసాయాధికారిణి కల్పన, భీమిని డివిజన్ ఏడీఏ సురేఖ, ఏఓ సృజన, బెల్లంపల్లి కృషి విజ్ఞాన శాస్త్రవేత్త నాగరాజు, ఏఈఓలు రాంచందర్, నాయకులు గట్టు మల్లేష్, హరీష్‌గౌడ్, శ్రీనివాస్, చెన్నోజి శంకరయ్య, మొహిద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

మార్పు అభివృద్ధికి మలుపు



ప్రతిజ్ఞ చేస్తున్న ఎన్జీవో సంస్థ సభ్యులు, కమిషనర్

మంచిర్యాలటౌన్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 2వ తేదీ నుంచి వంద రోజుల పాటు 'ఒక మార్పు–అభివృద్ధికి మలుపు' అనే నినాదంతో కార్యాచరణ ప్రణాళికను చేపట్టనున్నట్లు, ప్రజలు భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ శివాజి అన్నారు. జిల్లా కేంద్రంలోని రాముని చెరువు వద్ద సోమవారం వాకర్స్‌తో ప్రతిజ్ఞ చేయించిన అనంతరం ఆ ప్రాంతాలను మాస్ క్లీనింగ్ చేస్తూ, ఒక మార్పు అభివృద్ధి మలుపు అనే నినాదంతో ముందుకెళ్లాలని కమిషనర్ సూచించారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులు, వనమహోత్సవం, ఇంకుడు గుంతల నిర్మాణం వంటి కార్యక్రమాలను తమ సిబ్బంది ప్రతిరోజూ ఎంపిక చేసిన ఏరియాల్లో వార్డు ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. ఇంటింటి సర్వే నిర్వహించి ఇంటి నంబర్లు లేని వారికి నంబర్లు జారీ చేయడం, చిన్న వ్యాపారులను గుర్తించి, వారికి వ్యాపారం లైసెన్సు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ విజయ్‌కుమార్, కరుణాకర్, శానిటరీ సూపర్‌వైజర్ రాజమనోహర్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ యం. వైకుంఠం, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ ప్రశాంత్ పాల్గొన్నారు.

త్రివర్ణపతాకం రెపరెపలు

• ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుక
• హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు

జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, నాయకులు



బెల్లంపల్లి: జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే వినోద్



మంచిర్యాలటౌన్: జెండా ఆవిష్కరిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్





డీసీపీ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న డీసీపీ ఎగ్గడి భాస్కర్



అమరులకు నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు



చెన్నూర్: జెండా ఆవిష్కరిస్తున్న జడ్జి రవి



జెడ్పీ కార్యాలయంలో...



జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట ఎస్ఈ గంగాధర్, అధికారులు, సిబ్బంది



గుడిపేట పోలీస్ బెటాలియన్‌లో...



వేమనపల్లి: ఎంపీడీవో కార్యాలయంలో...



టీఎన్జీవోస్ కార్యాలయంలో....



దండేపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో...

సాక్షి నెట్‌వర్క్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల్లో, వివిధ కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. అమరుల త్యాగాలను స్మరిస్తూ రాష్ట్ర అభివృద్ధి పథాన్ని కొనసాగించేందుకు, ప్రజలు సంకల్ప బలంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

- మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు తన నివాసం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు. అమరవీరుల స్థూపం వద్ద మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అమరవీరులకు నివాళులర్పించారు. నస్పూర్ పట్టణ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం వద్ద, ఎల్ఐసీ కాలనీలోని తన నివాసంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.బీజేపీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ జెండా ఆవిష్కరించారు. మంచిర్యాల కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ శివాజి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. టీఎన్జీవోస్ భవన్‌లో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.
- జిల్లా కేంద్రంలోని డీసీపీ కార్యాలయంలో డీసీపీ ఎగ్గడి భాస్కర్ జెండా ఆవిష్కరించారు. కోర్టు ప్రాంగణంలో జిల్లా అదనపు న్యాయమూర్తి లాల్‌సింగ్ శ్రీనివాసనాయక్, సీఎఫ్‌వో కార్యాలయంలో సీఎఫ్ఓ శాంతరాం, ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఎక్సైజ్ సీఐ గురువయ్య జాతీయ జెండాలను ఆవిష్కరించారు.
- మంచిర్యాల జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ సీఈవో గణపతి, జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఇన్‌చార్జి డీటీవో సంతోశ్, గుడిపేట 13వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో కమాండెంట్ పి.వెంకటరాములు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.
- చెన్నూర్ కోర్టులో జడ్జి పర్వతపు రవి, పోలీస్‌స్టేషన్‌లో సీఐ దేవేందర్ రావు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మురళీ కృష్ణ, సామాజిక ఆరోగ్య కేంద్రంలో సూపరింటెండెంట్ సత్యనారాయణ, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సూర్యనారాయణ, మిషన్ భగీరథ కార్యాలయంలో డీఈ విద్యాసాగర్, బీజేపీ కార్యాలయంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు శ్రీపాల్ జాతీయ జెండా ఆవిష్కరించారు.
- అసిస్టెంట్ కమిషనరేట్ కార్యాలయం వద్ద ఏసీపీ వెంకటేశ్వర్ జెండా ఆవిష్కరించారు.
- లక్సెట్టిపేట కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి సాయికిరణ్ జాతీయ పతాకం ఆవిష్కరించారు.
- జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయం ఆవరణలో జిల్లా విద్యుత్ శాఖ అధికారి (ఎస్ఈ) గంగాధర్ జాతీయ పతాకం ఆవిష్కరించారు.
- బెల్లంపల్లిలో మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది, మెప్మా శ్రేణులు ర్యాలీ చేశారు. బెల్లంపల్లి ఏఎంసీ ఏరియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయం, పట్టణ కాంగ్రెస్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గడ్డం వినోద్ జాతీయ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. జూనియర్ సివిల్ కోర్టు వద్ద న్యాయమూర్తి ముకేష్, రెవెన్యూ డివిజనల్ కార్యాలయం వద్ద ఆర్డీవో పి.హరికృష్ణ, టీబీజీకేఎస్ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, కృషి విజ్ఞాన కేంద్రం వద్ద ప్రోగ్రాం కోఆర్డినేటర్ కోట శివకృష్ణ త్రివర్ణ పతాకాన్నీ ఎగురవేశారు. సీపీఐ కార్యాలయం వద్ద ఆ పార్టీ పట్టణ కార్యదర్శి రాజమౌళి జెండావిష్కరణ చేయగా, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజీ పాత బస్టాండ్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు.
- జిల్లా కేంద్రంలోని జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు అనిత, సీపీఐ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు రామడుగు లక్ష్మణ్ జెండా ఆవిష్కరించారు. అమరవీరుల స్థూపం వద్ద ప్రజా సంఘాల నాయకులు అమరవీరులకు నివాళులర్పించారు. జై తెలంగాణ నినాదాలు చేశారు.



జిల్లా కోర్టు ప్రాంగణంలో...



మాట్లాడుతున్న సీఎఫ్‌వో శాంతారాం



భీమారం: పోలీస్‌స్టేషన్ వద్ద...



పాతమంచిర్యాల: అమరవీరులకు నివాళులు



ప్రతిజ్ఞ చేస్తున్న మున్సిపల్, మెప్మా శ్రేణులు



జైపూర్: తహసీల్దార్ కార్యాలయంలో...



భీమిని: తహసీల్దార్ కార్యాలయంలో....



తాండూర్: తహసీల్దార్ కార్యాలయంలో...



బెల్లంపల్లిరూరల్: ఎంపీడీవో కార్యాలయంలో...



చెన్నూర్‌రూరల్: కిష్టంపేటలో...

గనులపై ఆవిర్భావ సంబురం

తెలంగాణ ఆవిర్భావ వేడుకలు సింగరేణి ఆధ్వర్యంలో గనులపై, యూనియన్ కార్యాలయాలు, కూడళ్ల వద్ద వైభవంగా నిర్వహించారు. సింగరేణి కార్మికులు, అధికారులు, యూనియన్ల నాయకులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాల వేశారు. అమరవీరులకు నివాళులర్పించారు.



శ్రీరాంపూర్: బతుకమ్మలతో ర్యాలీ నిర్వహిస్తున్న సింగరేణి మహిళలు

శ్రీరాంపూర్: ప్రగతి మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం వేదికపై నుంచి బెలూన్‌లను గాలిలో వదిలి వేడుకలను ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర సాధన, అందులో సింగరేణి ఉద్యోగుల పాత్రపై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని ఉత్తమ ఉద్యోగులను, అధికారులను ఈ సందర్భంగా సన్మానించారు. ఎందరో త్యాగాల ఫలం నేటి మన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమని, తెలంగాణ రాష్ట్రసాధనలో సింగరేణి కార్మికులు కీలక పాత్ర పోషించారన్నారు. నేడు ప్రత్యేక రాష్ట్రంలో తెలంగాణ ఎన్నో రంగాల్లో అభివృద్ధి గడిచిందన్నారు. సింగరేణి ఈ అభివృద్ధిలో భాగస్వామ్యమైందన్నారు. ఇతర రాష్ట్రాల కంటే అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. మహిళల బతుకమ్మ పాటలు, డోలు చప్పుళ్లు, పోతరాజుల విన్యాసాలు, పీరీలతో తెలంగాణసంస్కృతిని చాటేలా శ్రీరాంపూర్ మనోరంజన్ సముదాయం నుంచి షిర్కే చౌరస్తా కార్మిక వాడల మీదుగా జీఎం కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. నృత్యాలు చేశారు. ఆచార్య జయశంకర్‌సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం జీఎం కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏరియా సేవా అధ్యక్షురాలు ఉమా రాణి, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచీ సెక్రెటరీ ఎస్కే బాజీసైదా, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షులు వెంకటేశ్వర్‌రెడ్డి, ఏజీఎం(ఫైనాన్స్) బీబత్సా, డీజీఎం(పర్సనల్) అరవిందరావు, ఏజెంట్లు రాజేందర్, శ్రీధర్, ఆయా గనుల మేనేజర్లు పాల్గొన్నారు. నస్పూర్ కాలనీలోని టీబీజీకేఎస్ కార్యాలయం వద్ద ఆ యూనియన్ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి జెండా ఆవిష్కరించారు.

మందమర్రిరూరల్: మందమర్రి సింగరేణి హైస్కూల్ మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏరియా జీఎం దేవేందర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎస్అండ్‌పీసీ సిబ్బందితో గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షురాలితో కలిసి పలు స్టాల్స్ ప్రారంభించారు.

రామకృష్ణాపూర్: రామకృష్ణాపూర్ సింగరేణి ఠాగూర్ స్టేడియంలో మందమర్రి జీఎం దేవేందర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సూపర్‌బజార్ సెంటర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం రామాలయంలోని అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి తెలంగాణ కోసం అసువులుబాసిన అమర వీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం విజయ్‌ప్రసాద్, ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి అక్బర్‌అలీ, ఏజెంట్ ఖాదిర్, సీఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు. క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంతో పాటు రాజకీయ పార్టీల కార్యాలయాల్లోనూ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

శాంతిఖని గనిపై...

బెల్లంపల్లి: మందమర్రి ఏరియా శాంతిఖని గనిపై వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. గని మేనేజర్ సంజయ్‌కుమార్ సిన్హా జాతీయ జెండాను ఎగురవేశారు. గని బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనలో ఉత్తమ నైపుణ్యాన్నీ ప్రదర్శించిన పలువురు ఉద్యోగులకు బహుమతులు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ పిట్ సెక్రెటరీ తిరుపతి గౌడ్, ఇతర కార్మిక సంఘాల నాయకులు, గని అధికారులు, కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.



బహుమతులు అందుకున్న ఉద్యోగులు



జెండా ఎగురవేస్తున్న ఏరియా జీఎం దేవేందర్



రామకృష్ణాపూర్: నివాళులర్పిస్తున్న జీఎం, అధికారులు



శ్రీరాంపూర్: తెలంగాణ తల్లి చిత్రపటం వద్ద...



అ'పూర్వ' సమ్మేళనం

జన్నారం: మండలకేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల 2007–08 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు సోమవారం అదే పాఠశాలలో కలిశారు. ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులు, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆనాటి ఉపాధ్యాయులు జయ, విజయలక్ష్మి, లక్ష్మి, సుధారాణి, సునీత, కవిత, శైలజ, అంజలి, గంగమ్మ, లతలను ఆహ్వానించి శాలువాలతో సత్కరించారు.

అందె విజయ్ స్ట్రీట్‌గా నామకరణం

పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలోని ఓ వీధికి అందె విజయ్ స్ట్రీట్‌గా కాలనీవాసులు నామకరణ చేశారు. సీపీఐ న్యూ డెమోక్రసీ పార్టీలో పని చేసిన విజయ్ కారు ప్రమాదంలో ఇటీవల మృతి చెందారు. కాగా కాలనీ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషికి ప్రజలు అందె విజయ్ స్ట్రీట్‌గా పేరు పెట్టాలని నిర్ణయించారు. విజయ్ భార్య రాష్ట్ర పీవోడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మంగ చేతుల మీదుగా సోమవారం పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాంనగర్ కాలనీవాసులు రవీందర్, తిరుపతి, నాగమల్లేష్ ప్రజ్వల, చక్రపాణి, శ్రీదేవి, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి లాల్‌కుమార్, నాయకులు శ్రీమన్నారాయణ, అందె రాములు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

జైపూర్: బెజ్జాలకు చెందిన యువకవి మంతెన రవితేజ సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన యువ కెరటాలు కవి సమ్మేళనంలో పాల్గొన్నాడు. తెలంగాణ అందం అనే శీర్షికతో కవిత వినిపించాడు. ఈ సందర్భంగా జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత రవితేజను సన్మానించారు.